ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
శనివారం 29, జులై 2023 8 పేజీలు



## విపత్తులు ఏర్పడితే ప్రాణహాని జరగకుండా కాపాడవచ్చు



నిర్మల్ జిల్లాకు ఎయిర్ బోట్స్, లైవ్ జాకెట్లు, రోప్స్
జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
జిల్లాలో భారీ వర్షాల మూలంగా ఏవైన విపత్తులు ఏర్పడితే ఎయిర్‌బోట్స్, లైవ్‌జాకెట్ల సహాయంతో ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌లు అన్నారు.

2 లో..



ఉమ్మడి ఆదిలాబాద్ అతలాకుతలం

నిండు కుండల్లా జలాశయాలు

ఉగ్రరూపం దాల్చిన గోదావరి

# స్తంభించిన.. జనజీవనం

వివరాలు 2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*
వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలోకి భారీగా వరద నీరు చురుతుండడంతో ఉగ్రరూపాన్ని తలుస్తుంది. బాసర నుండి కోటపల్లి వరకు గల 300 కిలోమీటర్ల పరివాహక ప్రాంతంలో ఉన్న వేల ఎకరాల పంట భూములను వరదలు ముంచెత్తాయి. ఇసుక మేటలు వేసి వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టాన్ని కలిగించాయి. అనేక గ్రామాలు జలదిగ్భంధంలో ఉన్నాయి. ఎగువన గరిష్ట స్థాయిలో కురుస్తున్న వర్షాల వల్ల కడెం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల నుండి దిగువకు నీటిని వదలడం వల్ల ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వరద తాకిడి పెరగడంతో 48 గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. గోదావరికి అనుసంధానంగా ఉన్న వాగుల బ్యాక్ వాటర్‌తో అనేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. నిర్మల్ జిల్లా గడ్డన్న రిజర్వాయర్ నుండి నీటిని దిగువకు వదలడంతో భైంసాలోని లోతట్టు ప్రాంతాలు జలదిగ్భంధంలో ఉన్నాయి. సిరాల గ్రామం పూర్తిగా జలమయం అవడంతో దాదాపుగా 250య మంది ప్రజలు దేవుని గుట్టపై తల దాచుకోవడం జరిగింది. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి వదులుతున్న వరద నీటి వల్ల మంచిర్యాల ప్రాంతం ముంపు గురైంది.



## వాటర్ ఫాల్స్, డ్యామ్స్ పర్యాటక ప్రాంతాలకు అనుమతి నిషేధం

కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*
గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రాజెక్ట్‌లు డ్యామ్స్ చెరువులు, వాగులు నిండుగా ప్రమదదకర స్థాయిలో ఉన్నాయి. కాబట్టి పర్యాటక ప్రాంతాలకు ప్రజలు ఎవ్వరు కూడా వెళ్ళడానికి అనుమతి లేదు అని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు యువత పోలీస్ వారి సూచనలు పాటిస్తూ సహకరించంగలరు అని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి మంచిర్యాల జోన్ పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటు ందని తెలియ జేశారు.

2లో...

## అధికార యంత్రాంగం ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుంది



జిల్లా ప్రత్యేక అధికారిణి భారతి హోళికేరి

వివరాలు 2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*
జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందుకు గురవుతున్న వరద బాధిత, లోతట్టు ప్రాంత ప్రజలకు సహా యం అందిచేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ప్రత్యేక అధికారిణి భారతి హోళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, హాజీపూర్ మండల తహసిల్దార్ రాజలింగుతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో నీటిమట్టాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి జిల్లాలోకి వరదనీరు అధికంగా చేరుతుందని, ఈ పరిస్థితులలో ప్రజలకు సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం 24 గంటలు అందుబాటులో సిద్దంగా ఉంగుందని తెలిపారు. వరద పరిస్థితుల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్ట్‌లలోకి చేరుతున్న వరద నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రాజెక్ట్‌ల సామార్థ్యానికి అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రాబోవు 2రోజులు వర్ష సూచన ఉన్నందున అత్యవసర స్థితి నెలకొనే అవకాశం ఉందని, అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు.

## దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



*నేరడిగొండ, ప్రభాతవార్త:*
భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు పునరుద్దరణకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నేరడిగొండ మండల కేంద్రంలోని కలెక్టర్ పర్యటించి రోడ్లు, ఇండ్లు పంటలను పరిశీలించారు.

2లో...

# జలవిలయం, స్తంభించిన జనజీవనం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా గడ్డన్న రిజర్వాయర్ నుండి నీటిని దిగువకు వదలడంతో భైంసాలోని లోతట్టు ప్రాంతాలు జలదిగ్భంధంలో ఉన్నాయి. సిరాల గ్రామం పూర్తిగా జలమయం అవడంతో దాదాపుగా 250య మంది ప్రజలు దేవుని గుట్టపై తల దాచుకోవడం జరిగింది. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి వదులుతున్న వరద నీటి వల్ల మంచిర్యాల ప్రాంతం ముంపు గురైంది. మంచిర్యాలలోని గోదావరి సమీపంలో నిర్మించిన మాత శిశు సంక్షేమ ఆసుపత్రి వరదనీటిలో చిక్కుకుంది. ఎన్టీఆర్ నగర్, ఎల్ఐసి కాలనీ, రామ్ నగర్ కాలనీలు జలదిగ్బందంలో ఉన్నాయి. ఈ ఏరియాలలో నివసిస్తు న్నటు వంటి ప్రజలందరూ ఇల్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు





వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడింది. జైపూర్ చెన్నూర్ ప్రాంతంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. చెన్నూర్‌లోని బతుకమ్మ వాగు పొంగి పొరలటంతో చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. ఇళ్లలోని వస్తువులు ఏవి కూడా వినియోగానికి ఉపయోగం లేకుండా పనికి రాకుండా పోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో పెన్‌గంగా వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. వీలైతే పంట నష్టం పదుల సంఖ్యలో గ్రామాలు జలదిగ్భంధంలో చిక్కు కున్నాయి. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు ప్రాణహితల వల్ల వదర ముప్పుపొంచి ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వరదల ఉధృతికి రోడ్లు తెగిపోయి రవాణా సౌకర్యం స్తంభించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి తరలించడం జరిగింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అదికారులు నిరంతరం శ్రమిస్తున్నారు.



**-కడెం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సెంట్రల్ సేఫ్టీ అధికారులు....**

డ్యాం సేఫ్టీ నిపుణులు ఏ బి పాండ్య ఆధ్వర్యంలో 24 మంది బృందం సభ్యులతో కలిసి ప్రాజెక్ట్ స్థితిగతులను పరిశీలిస్తున్నారు. భారీ వరదలకు ప్రాజెక్ట్ తుట్టుకునే పరిస్థితుల్లో ఉందో లేదో ప్రాజెక్ట్ సేఫ్టీ మెజర్స్ గేట్లలో ఎదురైన సమస్యలు, కోతకు గురైన ప్రాంతాలను సెంట్రల్, స్టేట్ డ్యాం సేఫ్టీ సిడిఎస్‌వో, ఓస్‌డిఎస్‌వో బృందం సభ్యులు పరిశీలిస్తున్నారు. నిన్న వరదలకు గేట్లలో ఎదురైన సమస్యలను ప్రాజెక్ట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ స్థితిగతులు సేఫ్టీ సమస్యల పట్ల స్టేట్ సెంట్రల్ ఉన్నతాధి కారులకు నివేదికలు అందిచనున్నట్లు వారు తెలిపారు.

**-కడెం ప్రాజెక్ట్ వద్ద బీఎస్పీ, కాంగ్రెస్ నాయకుల ఆందోళన...**

కడెం ప్రాజెక్ట్ డేంజర్ జోన్‌లోకి వెళ్ళడానికి కారణం ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణమని వారు ఆరోపించారు. అక్కడున్న అధికారులను ఈ విషయంపై నిలదీయడం జరిగింది. ఇదివరకే ఒకసారి డేంజర్ జోన్‌లోకి వెళ్లిన విషయం తెలిసి కూడా, నాయకులు ముందు చూపు లేకపోవడంతో మరోసారి ప్రజలు ఇబ్బంది పడాల్సి న పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా, ప్రమాదాన్ని ఎలా నివారించాలో అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# విపత్తులు ఏర్పడితే ప్రాణహాని జరుగకుండా కాపాడవచ్చు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న ప్రాజెక్టులు దాదాపు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయని, గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయన్నారు. భారీ వర్షాలతో జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా రోడ్డు కూడా ధ్వంసం అయ్యాయని, మరోవైపు ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు చేరడంతో ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పోలీసుశాఖ ద్వారా వీటిని తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నిన్నటి వరకు అతిభారీ వర్షం సుమారు 210 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భైంసా డివిజన్‌లో ఎక్కువ మొత్తంలో రోడ్లు ధ్వంసం అవ్వడం జరిగిందని, చాలా మందికి పోలీసుశాఖ ద్వారా రిస్క్యూ చేయడం జరిగిందన్నారు. సుమారు 60 మందిని వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని



పోలీసుశాఖ వారు వారి ప్రాణాన్ని పణంగా పెట్టి రోప్‌తో లైవ్ జాకెట్‌తో రిస్క్ చేయడం జరిగిందని తెలిపారు. అందుకని నేను, జిల్లా ఎస్పీ ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. మన వద్ద ఏయిర్ బోర్డ్స్ ఉంటే సులువుగా సిబ్బందికి కష్టం కాకుండా వారిని కాపాడవచ్చు అని ప్రాణహాని కలుగకుండా వారిని కాపాడవచ్చు అన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు జిల్లా కలెక్టర్ ఎయిర్ బోర్డ్స్, లైవ్‌జాకెట్లు, రోప్స్ వంటి వస్తువులు కొనడానికి పోలీసుశాఖ వారికి సహాయ సహ కారాలు అందించిన కలెక్టర్‌కు ధన్య వాదాలు తెలుపుతున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలను మరింత సురక్షి తంగా కాపా డాలనే ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసుశాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలీసుయంత్రాంగం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసువారికి సహక రించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీ (ఏఆర్) వెంకటేశ్వర్లు, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీని వాస్, పట్టణ సీఐ పురుషోత్తం, ఆర్ఐలు రమేష్, రామకృష్ణ, ఎంపివో వినోద్, ఆర్ఎస్ఐలు, సాయికిరణ్, రవికుమార్, దేవేంధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్ ఫాల్స్, డ్యామ్స్, పర్యాటక ప్రాంతాలకు అనుమతి నిషేధం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రాజెక్టులు డ్యామ్స్ చెరువులు, వాగులు నిండుగా ప్రమదదకర స్థాయిలో ఉన్నాయి. కాబట్టి పర్యాటక ప్రాంతాలకు ప్రజలు ఎవ్వరు కూడా వెళ్ళడానికి అనుమతి లేదు అని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు యువత పోలీస్ వారి సూచనలు పాటిస్తూ సహకరిచంగలరు అని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి మంచిర్యాల జోన్ పోలీస్ యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఎవరైనా ఆపదలో ఉంటతే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీస్ వారి సమాయం పొందగలరని తెలిపారు. ప్రస్తుతం వర్షం కొంచెం తగ్గు ముఖం పట్టినప్పటికి కమిషనరేట్ పరిధిలోని ప్రాజెక్టులు, చెరువులు, వాగులు నిండుగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు కొంతమంది పోలీస్ వారి హెచ్చరికలు, సూచనలు చేసిన పట్టించుకోకుండా వాహనాలతో వరద నీటి నుండి దాటడానికి ప్రయత్నం చేస్తున్నారు అట్టి చర్యలు ప్రమాదకరం. రేపు, ఎల్లుండి సెలవులు కావున చాలా మంది ఇరత ప్రాంతాల నుండి, స్థానిక ప్రజలు, యువత వాటర్ పాల్స్, ప్రాజెక్ట్ పర్యాటక ప్రాంతాలను చుడడానికి వచ్చే అవకాశం ఉంది కావున ముందస్తు ప్రజల భద్రత ప్రాణా రక్షణను దృష్టిలో పెట్టుకొనొ ప్రాజెక్ట్,డ్యామ్స్ పరిసరాల వద్దకు పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది. వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని ప్రజలు అందరు పోలీస్ ఆరికి సహకరించగలరని అని సీపీ కోరడమైంది. రామతగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బంధీగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.



## దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు పునరుద్ధరణకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నేరడిగొండ మండల కేంద్రంలోని కలెక్టర్ పర్యటించి రోడ్లు, ఇండ్లు పంటలను పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారిని పరిశీలించి త్వరితగతిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గ్రామాల వద్ద నీటి ప్రవాహానికి గురైన రోడ్డును, పంట పొలాలను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా వెంటనే రోడ్డు పునరుద్ధరణ చేపట్టాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. నేరడిగొండ మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డు, కల్వర్టును, గుత్వాల, బోరిగాం గ్రామాలోని రోడ్డు, ఇండ్లు, పంటలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ పర్యటనలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, నేరడిగొండ మండల ఎంపీపీ రాథోడ్ సజన్, తహసీల్దార్ పవన్‌చంద్ర, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, ఆర్ఐ నాగోరావ్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రజల సహాయార్థం అధికార యంత్రాంగం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** అధికారులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సిజనల్, అంటువ్యాధులు ప్రభలకుండా త్రాగునీటి, తీసుకోవసిన ఆహారపదార్థాలపై వివరించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజల రోణ కొరకు జిల్లాలో 12 పునరావాస కేంద్రాలతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సహాయార్థం సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం. 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, సేవల నిమిత్తం ప్రజలు సంప్రదించవ్చని తెలిపారు. జిల్లాలో 7 మున్సిపాలిటీలు, 311 గ్రామపంచాయతీలలో అధికారులు సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని 24 గంటల పాటు పరిస్థితులను పర్యవేక్షిస్తూ తీవ్రమైన స్థితి ఏర్పడినట్లయితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ స్థంభాలు క్రిందకి ఒరిగినా, విరిగిపోయినా, పడిపోయినా, విద్యుత్ తీగలు వ్రేలాడుతున్నా వెంటనే సమాచారం అందించడం కోసం కంట్రోల్ రూమ్‌నం. 7901628369 ఏర్పాటు చేయడం జరిగిందని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తక్షణ చర్యలు చేపడతారని తెలిపారు. జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని ఆశ, ఆరోగ్య కార్యకర్తల వద్ద అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మంచిర్యాల తహసిల్దార్ పిన్న రాజేశ్వర్, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ కలిసి మంచిర్యాల పట్టణంలోని రాంనగర్, ఎన్‌టిఆర్ నగర్‌లోకి చేరిన వరద పరిస్థితులను పర్యవేక్షించారు. వరద నీటిలోకి ప్రలజు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు పకడ్బంధీంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ జ్యోతి, మున్సిపల్ కమీషనర్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రభాకర్‌లతో కలిసి గొదావరి నది పరివాహక ప్రాంతంలో పాటు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్బుల్ హై, మున్సిపల్ సిబ్బంది, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన రామారావు పటేల్

**- బాధితులకు, రైతులకు నష్టపరిహారం అందించాలి**

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>

సిరాల ప్రాజెక్టు తెగిపోవడంతో ఈలేగాం కొత్తచెరువు పూర్తిస్థాయిలో తెగిపోగా ఈలేగాం గ్రామానికి చెందిన రైతులకు తీవ్ర నష్టం జరిగింది. గ్రామానికి చెందిన గుండ్ల గణేష్ మూడు ఎకరాల పొలం పూర్తిగా మట్టితో కొట్టుకుపోయి వాగుగా మారింది. మారుతి పటేల్‌కు చెందిన చేను అదేస్థితిలో మారిపోయింది. అదేవిధంగా పటేల్‌కు చెందిన చేను అదేస్థితిలో మారిపోయింది. వాగుపరివాహక ప్రాంతాల్లో వందల ఎకరాల్లో నష్టం జరిగింది. ఒక్కో రైతుకు లక్షల్లో నష్టం జరిగింది.



సంవత్సరాల తరబడి భూములు పనికిరాకుండా పోయాయి. బాధితులను వేగం చెరువు తెగిపోయిన ప్రాంతాన్ని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామారావు పటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్లే రైతాంగానికి తీరని నష్టం జరిగిందని, శీరాల ప్రాజెక్టు, ఈలేగాం కొత్త చెరువు ప్రమాద కరస్థితిలో ఉన్న మరమ్మత్తులకు నిధులు కేటాయించ కపోవడం మూలంగా ప్రజాజీవనం అస్తవ్యస్థంగా మారిందన్నారు. బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు తీవ్రతరం చేస్తామన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వందలాది ఎకరాలు భూములుగా మారాయి అన్నారు. ఆయన వెంట మిర్జాపూర్ ఎంపిటిసి రజాక్, నాయకులు గుంటూరు శంకర్, మాజీ సర్పంచ్ చక్రధర్ పటేల్, స్థానిక ఎంపిటిసి సుభాష్, శిరం సాయినాథ్, తదితరులు ఉన్నారు.

# అసమర్థ మంత్రితో ప్రజలకు కష్టాలు

**- స్వర్ణ జలాశయానికి శాశ్వత మరమ్మత్తులు చేయాలి**

**- కాంగ్రెస్ నేత కూచాడి శ్రీహరిరావు**

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>

అసమర్థ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ప్రజలు అవస్థలు పడ్డారని ఉద్యమనేత కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. సారంగాపూర్ మండలంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. స్వర్ణ జలాశయాన్ని దెబ్బతిన్న రహదారులను పరిశీ లించారు. జలాశయానికి శాశ్వత మర మ్మత్తులు చేపట్టకపోవడంతో లీకేజీలు ఏర్పడి నీరు వృదాగా పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైకి ఎత్తినా కూడా వరదగేట్లు కిందికి దిగని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. సామ ర్థ్యానికి మించి నీరు బయటకు వృదాగా వెళ్తుందని, ప్రస్తుతం 1176 అడుగులకు నీరుందని తెలిపారు. జలాశయం వద్ద అధికారులు సైతం అందుబాటులో లేరని, కడెం ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తులకు వెళ్లారని చెప్పడం హస్యాస్పదంగా ఉందని అన్నారు. గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రహ దారులకు ఇప్పటి వరకు మరమ్మత్తులు చేపట్టలేదని అన్నారు. కేవలం కమీషన్లపై మాత్రమే శ్రద్ధ ఉందని విమర్శించారు. భారీ వర్షా లకు నిర్మల్ జిల్లా అతలాకుతలమయితే ఇప్పటి వరకు



అధికారులతో సమీక్ష నిర్వ హించ లేదని అన్నారు. వెంటనే అధికారులు వర్షాలకు దెబ్బ తిన్న పంట వివరాలు నమోదు చేసి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఇందులో జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ దశరథ రాజేశ్వర్, మాజీ జడ్పిటిసి బొల్లోజు నర్సయ్య, నాయకులు ఆది ఉన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జి.సి.సుబ్బారాయుడు**

<u>ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త</u>

జిల్లాలో ఎడతెరని లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య అధికారి డా.జి.సి. సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులు, ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ వరద ప్రభావిత, ముంపు ప్రాంతాలలో ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే ప్రజల సౌ కర్యం కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నం. 7671001703లో సంప్రదించవ్చని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో వైద్యధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ 24/7 వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని, వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బందికి సెలవులు రద్దు చేయడం జరిగిందని, అత్యవసర సేవలలో వెంటనే స్పందిస్తూ ప్రజలకు భరోసా కల్పించాలని అన్నారు. అన్ని రకాల మందులను ఆశ కార్యకర్త వరకు అందజేయాలని, అంటూ వానయధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముంస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 21 ఆరోగ్య కేంద్రాలలో ఎపిడిమిక్ సెల్ఫ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని, ఈ సెల్ఫ్ 24 గంలు పని చేస్తాయని తెలిపారు. జిల్లాలో 27 వరద ప్రభావిత గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఈ క్రమంలో హై రిస్క్ గ్రామాల నుండి 17 మంది గర్భవతులను ఆసుపత్రులకు తరలించడం జరిగిందని, వీరిలో 8 మంది ప్రసించగా మిగతా



9 మందిని వారి ప్రసవ తేదీ ప్రకారంగా పర్యవేక్షించడం జరుగుతుందని, చెన్నూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో 4 మంది, బెల్లంపల్లిలోని ఆస్పుపత్రిలో 2 మంది, జిల్లా ఆసుపత్రిలో 3 మంది ప్రసవించేందకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. వరద ప్రభావిత గ్రామాలలోని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని, వైద్య సిబ్బంది సమాయక సిబ్బంది శిబారలకు హాజరు కావాలని ఆదేశించారు. జిల్లాలోని 36 పునరావాస కేంద్రాలలో వైద్యాధికారులు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బందితో వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం విషయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పంచాయతీ సర్పంచులు, పంచా యతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సమన్వ యంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని వర్షాకాలం కావడంతో అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కీటక జనిత వ్యాధులు, మలేరియా, డెంట్యూ, ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు తమ పరిధిలో వ్యాధులను గుర్తించడంతో పాటు ప్రబలకుండడా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన మంచినీటిని త్రాగాలని, గర్భవతులు, పిల్లలు, వృద్దులు అత్యవసరమైతేనే బయటకు రావాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు, ఓడోమాస్ క్రిములు వినియోగించాలని4, దోమల వృద్ధిని నిరోధించే విధంతా పారిశుద్ధ్య చర్యలు పాటించాలని తెలిపారు. వైద్యులు సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించి విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ప్రలజు ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న వెంటనే సమీప వైద్యాధికారులను సంప్రదించాలని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పాముకాటు, తేలుకాటు మందులు అందుబాటులో ఉంచు కోవాలని, అన్ని గ్రామలలో ఓఆర్ఎస్ నిల్వ ఉంచు కోవాలని, త్రాగు నీటి వనరుల క్లోరినేషన్ చేయిం చాలని తెలిపారు. అంటూ వ్యాధులు ప్రబల కుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు సమ న్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పర్య వేక్షకులు విశ్వేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



## నీటమునిగిన బోల్సా గ్రామాన్ని సందర్శించిన రామారావు పటేల్

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



భారీ వర్షాలతో తానూర్ మండలంలోని బోల్సా గ్రామం నీట మునిగింది. వందల సంఖ్యలో ఇండ్లు కూలిపోయాయి. ఇళ్లలో ఉన్న సరుకులు తడిసిపోయి పూర్తిస్థాయిలో కూలిపోవడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం గడిపారు. బాధితులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావు పటేల్ పరామర్శించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూవ ఆరి స్థితిగతులను పరిశీలించారు. తాను ఉన్నానని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్వాహక మూలంగా ఈ పరిస్థితి దాపురించిందని, గ్రామం మునిగిపోతుంటే ఇప్పటి వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం తక్షణమే గ్రామస్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూలిపోయిన ఇండ్ల బాధితులకు ఇంటి నిర్మాణానికి తక్షణమే పూర్తిస్థాయి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఆయన వెంట తానూర్ మండల నాయకులు బాలాజీ పటేల్, శివాజీ పటేల్, మాజీ సర్పంచ్ చక్రధర్ పటేల్, సోమ్‌నాథ్, మారుతి పటేల్, ఎంపిటిసి రజాక్, బోల్సా గ్రామస్థులు ఉన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న సుద్దవాగు వంతెన మరమ్మత్తులను చేపడుతాం

**- ఆర్అండ్‌బి ఎస్ఈ రాజేంధర్**

<u>లోకేశ్వరం, ప్రభాతవార్త :</u>



భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా కృంగిపోయిన సుద్దవాగు వంతెన మరమ్మత్తు పనులను శనివారం నుంచి ప్రారంభిస్తామని ఆర్అండ్‌బి ఎస్ఈ బానోత్‌రాజేంధర్ నాయక్ అన్నారు. శుక్రవారం వంతెనను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారకు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం ఆటంకం కలిగించక పోతే 15 రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేయించి వంతెనపై నుంచి రాకపోకలు పున: ప్రారంభిస్తామని అప్పటి వరకు వంతెనపై నుంచి వాహనాలకు అనుమతించరాదన్నారు. ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు కలెక్టర్ గారితో చర్చించిన తర్వాతనే నిర్ణయం వెల్లడిస్తామన్నారు. ఆయనతోపాటు రోడ్డు భవనాలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్‌కుమార్, ఏఈ రఘు, వంశీ, ఎమ్మార్వో సరిత, ఎంపిడివో సల్మాన్ రాజ్,ఉన్నారు.

## సాయిబాబా ఆలయహుండీ లెక్కింపు

<u>ఖానాపూర్, ప్రభాతవార్త :</u>

ఖానాపూర్‌లోని శ్రీ సాయిబాబా ఆలయ కమిటి ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయ హుండీని శుక్రవారం రోజు ఆలయ కమిటి వారు లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ హుండీ ఆదాయం ఒక లక్ష 44 వేల తొమ్మిది వందల అరవై రూపాయల, ఒక బంగారు ఉంగరం, వెండి, నగదు వచ్చిందన్నారు.ఆలయ కమిటి అధ్యక్షులు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, ఆలయ ప్రధాన కార్యదర్శి కొక్కుల ప్రదీప్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బండారి కిశోర్, ఉపాధ్యక్షులు ఐలేని అశోక్‌రావు, పరంకుశం శ్రీనివాస్, కోశాధికారి కట్కం శంకరయ్య, కరిపె శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు గంగాదర్, మహజన్ జితేంధర్, కౌట మహేష్, రాజేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

# స్కూల్ స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలి

**-అందరిని పర్మినెంటన చేయాలి**
**-4 రోజు కొనసాగుతున్న సమ్మె**
**- సీఐటియులో చేరిన స్కూల్ స్వీపర్లు**
**-దుంపల రంజిత్ కుమార్ సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి**

మంచిర్యాల, ప్రభాతవార్త



స్కూల్ స్వీపర్స్ వర్కర్స్ యూఇనయన్(సీఐటియు) ఆధ్వరనయంలో శుక్రవారం రోజున జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట, జిల్లా పరిషత్‌కు అనుబంధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్స్‌గా గత 35సం॥ల నుండి పని చేస్తున్న పాఠశాలలో తరగతి గదులు ఊడ్చడం , అన్ని శుభ్రంగా చేయడం స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని గత 4 రోజులుగా సమ్మె చేస్తున్నామని మాకు 150/-రూ,,ల నుండి నేటికి ప్రభుత్వం 4000/-రూ,, చెల్లిస్తుంది పిఆర్‌సి పెంచి 2సం॥లు గడుస్తున్న ప్రభుత్వం మాత్రం మాకు అమలు చేయడం లేదని ఎన్ని ఏండ్లు పని చేసిన మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, కనీస వేతనం 26,000 చెల్లించాలని బెనిఫిట్స్ సౌకర్యం జీతంలో సగం పెన్షన్ చెల్లించాలి అని పాఠశాలలో స్వీపర్ల నియా మకాలు చేపట్టాలని చనిపోయిన వారికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. సమస్యలు పరిష్కారం చేయాలి లేకుంటే ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ నారాయణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, వెంకటేష్ జిల్లా కోశాధికారి, గంగన్న, వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు, లింగన్న, పద్మ జిల్లా సమాయ కార్యదర్శులు, సభ్యులు కొమురయ్య, బయ్యాన్న, సత్తన్న, రామన్న, శంకర్, గంగమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## క్షేత్రస్థాయిలో పంట తీవ్రతను పరిశీలించిన అధికారులు

ఖానాపూర్, ప్రభాతవార్త :



గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వచ్చిన వరదలకు నిర్మల్ జిల్ల పెంబి మండలంలో పత్తి, కంది, మొక్కజొన్న పంటలకు తీవ్రనష్టం వాటిల్లినట్లు ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం రాత్రి కురిసిన వర్షాలతో మండలంలోని కడెం వాగు ఉధృతంగా ప్రవహించడంతో పరివాహక ప్రాంతాల్లోని పత్తి, కంది, మొక్కజొన్న పంటలు నీట మునిగినట్లు తెలిపారు. శుక్రవారం రోజు రైతుబంధు మండల కన్వీనర్ భుక్యా తికాజీ, గుమ్మెన సర్పంచ్ వసంత్‌రావులతో కలిసి గుమ్మెన కొలాంగూడ, పసుపుల, ఇటిక్యాలలో పంటనష్టం తీవ్రతను అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికను అందించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ వర్షం పడుతున్నప్పుడు పొలం పనులకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని, తెగిపోయిన కరెంటు వైర్లు, మోటార్లను బాగుచేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు.

## బిజేపి పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల సమావేశం మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి,మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు మునిమంద రమేష్, రాజనీష్ జైన్, పెద్దపల్లి పార్లమెంట్ విస్తారక్ కుమ్మరి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాబోయే మూడు నెలల కాలంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా బలోపేతం కొసం ఏ విధంగా పని చేయాలి అని ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మన హరీష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాలయు, బెల్లంప్లి పట్టణ అధ్యక్షులు కోడి రమేష్, బెల్లంపల్లి నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్ గ్రామంలో వైద్య శిబిరం

జన్నారం, ప్రభాతవార్త



జన్నారం మండలంలోని ముంపు గ్రామాల్లో ఒకటైన తిమ్మాపూర్ గ్రామంలో డాక్టర్ శ్రీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో వర్షం, వరదలు వచ్చినందువలన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందుగా వైద్య శిబిరం నిర్వహించి రక్త పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైడే నిర్వహించి, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వర్షాకాంలో ప్రబలే సీజనల్ వ్యాధుల గురించి తెలియజేసి వాటిని ఎలా అరికట్టాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ సందీప్, ఎంఎల్‌హెచ్‌పి పోసాని సూపర్‌వైజర్ కొల్లూరి కమలాకర్, హెల్త్ అసిస్టెంట్ మాధవి పంచాయతీ సెక్రటరీ లావణ్య, ఆశా రజిత, ఆయేర్వేద వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మున్సిపల్ కమిషనర్, డిప్యూటి డి,ఎం.హెచ్.వో డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు ఆధ్వర్యంలో వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయంలో ఏ.ఎన్.ఎమ్‌లకు ఆశా వర్కర్లకు ఓబిలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.వో విజయ పూర్ణిమ, కౌన్సిలర్ రాము నాయకన, టిఎమ్‌సి దుర్గయ్య, ఏ.ఎన్.ఎమ్.లు ఓబిలు పాల్గొన్నారు.

## కృంగిపోయిన సుద్దవాగు వంతెనను పరిశలించిన జిల్లా కలెక్టర్

లోకేశ్వరం, ప్రభాతవార్త :

కృంగిపోయిన సుద్దవాగు వంతెన పై నుంచి ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు మధ్యాహ్నం వంతెను పరిశీలించి వీలైనంత త్వరగా పూర్తి చేయించి రాకపోకలను పున: ప్రారంభించాలని రోడ్డు భవనాల శాఖ అధికారులను అలాగే సుద్దవాగు పరివాహక ప్రాంతంలో వరద ఉధృతికి నష్టపోయిన పంటలను వివరాలు అందజేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ మండలంలోని పాత తర్లపాడ్,గోసంపల్లె, గోడలపంపు, దిలావర్‌పూర్ గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ పర్యటించి దెబ్బతిన్న రోడ్లను శుక్రవారం రోజు పరిశీలించారు. ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుని ఇళ్లు కూలిపోయిన బాధితులకు అండగా నిలబడతామని పేర్కొన్నారు. ఖానాపూర్ మండల ప్రజప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## బీసీ కులవృత్తుల వారికి లక్షరూపాయల చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్**

ఖానాపూర్, ప్రభాతవార్త :



శుక్రవారం రోజున ఖానాపూర్ మండలం ఎంపిడివో కార్యాలయంలో పలు గ్రామాలకు మంజూరైన బీసీ కుల వృత్తుల వారికి ఒక లక్ష రూపాయల 100 శాతం పూర్తి సబ్సీడీచెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 50 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ ఒక్క కుల సంఘాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. దళితబంధు, బీసీబందు, మైనార్టీ లోన్స్‌తో లేదా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎవరూ ప్రతిపక్షాల మాటలు విని మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## కౌన్సిలర్ సాధారణ సమావేశం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



మున్సిపాలిటీ చైర్‌పర్సన్ జంగం కళ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశము శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశం 12 అంశాలతో కూడిన ఎజెండాను ప్రతిపాదించారు. మేనేజర్ నాగరాజు కౌన్సిల్ సభ్యులందరికి అన్ని అంశములను చదివి వివరించారు. అలాగే చైర్‌పర్సన్ టేబుల్ ఎజెండాగా 1 అంశమును ప్రతిపాధించారు. ఈ 13 అంశములను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కమిషనరేట్ వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సారూ... మాకు పునరావాసం కల్పించండి..





**దహెగాం, ప్రభాతవార్త :**

భారీ వర్షాలు కురుస్తున్నందున పెద్దవాగులో వరదనీరు ఎక్కువ రావడంతో ఉప్పొంగి ప్రవహించడంతో పెసరికుంట గ్రామం జలదిగ్భందం అయింది. మాకు పునరావాసం కల్పించాలని కోరుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హన్మంతురావుకు దహెగాం మండలం లోని పెసరికుంట గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి వరద కారణంగా పాడి పంటలు, పశు సందప నష్టపోతున్నామని, వరదలు గ్రామాన్ని చుట్టి ముట్టినాయని, ప్రభుత్వం మా గ్రామానికి వేరే చోట స్థలం చేపించి, పునరావాసం కల్పించాలని కోరుతూ వరదల ప్రభావాన్ని పరిశీలించడానికి వచ్చిన పంచాయతీ రాజ్ కమీషనర్‌కు విన్నవించారు. పెద్దవాగు వరదను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి తెలియజేస్తానని మీకు పునరావాసం కల్పించే విధంగా కృషిచేస్తానిన తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దహెగాం మండల తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్ పెసరికుంట గ్రామ పరిస్థితులను తెలుసుకోవడానికి వచ్చి గ్రామస్థులతో మాట్లాడి తిరిగి మండల కేంద్రానికి వెళ్లే సమయంలో పెద్దవాగు వరద ఎక్కువ అవడంతో గ్రామ సమీపంలో ఓ లేవల్ వంతెన ఉదృతంగా ప్రవహించడంతో పెసరికుంట గ్రామంలోనే గురువారం జలదిబ్బందం అయినారు. అదే రోజు సాయంత్రం వరద ప్రభావం కొంచం తగ్గడంతో ట్రాక్టర్‌పై తహసీల్దార్‌ను లో లేవల్ వెంతనను గ్రామస్థులు దాటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

# వరద పెరుగుతోంది ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### .. అప్పర్ వార్ధా, ఇరాయి డ్యామ్‌ల నుండి భారీ వరద వస్తోంది

### .. కౌటాల సీఐ సాదిక్ పాషా




**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :**

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇప్పటికే వార్ధా, ప్రాణహిత నదులు ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో మహారాష్ట్రలోని అప్పర్ వార్ధా ప్రాజెక్టు 16 గేట్లు చంద్రా పూర్‌లోని ఇరాయి డ్యామ్ రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలారు. ఈ మేరకు మహారాష్ట్రంలోని అధికారుల నుండి సామాచారం అందింది. నేడు, రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియ జేసినందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. నది పరివాహక ప్రాంతాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదిలోకి వెళ్లకూడదు. అంతే కాకుండా నాటు పడవల్లో ప్రయాణాలు చేయకూడదు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏ గ్రామంలో ఎలాంటి ప్రమాదాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. రాత్రింబవళ్లు పోలీసులు అందు బాటులో ఉంటారు. ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరిగిన వెంటనే సమా చారం అందించి సహకరించాలి. ఏదైనా అత్యవసర పరిసిన్తఉల్లో పోలీస్‌శాఖ అధికాలకు సమాచారం ఇచ్చి సహాయం పొందాలని కౌటాల సీఐ సాదిక్‌పాషా తెలిపారు. ఇదిలా ఉండగా సిర్పూర్ (టి) ఎస్‌ఐ దీకొండ రమేష్ గౌడ్ హుడ్కిలి లోలేవల్ బ్రిడ్జి , వెంకట్రావ్‌పేట్ అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద పారిగాం బ్రిడ్జి వద్ద పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేశారు.

# ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

ఆర్టీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలనీ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ గౌరవ అధ్యక్షుడు కలవేని శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయనతో పాటు పలు సంఘాల నాయ కులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత కీలక పాత్ర పోసించిన ఆర్టీసి కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. ఆర్టీసికి పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని, బడ్జెట్‌లో రెండు శాతం నిధులు కేటాయించాలని, ఉద్యమ సమయంలో ఆర్టీసి కార్మికులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పే స్కేల్ అమలు చేస్తామని సీఎం కేసిఆర్ హామీ ఇచ్చినప్పుడు దాన్ని అమలు చేయకపోవడం సరికాదన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసిని ప్రజా రవాణా సంస్థగా చూడాలని లాభనష్టాలతో సంబంధం లేకుండా ఆర్టీసిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసి సంస్థ రక్షణ కోసం కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు బద్రి సత్యనారాయణ, లోఏష్, భోగే ఉపేందర్, ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆసిఫాబాద్ డిపో సెక్యూరిటి దివాకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజివి, నాయకులు మోహన్‌బాబు, లక్ష్మణ్, అజిత్ పాషా, అలీ,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసిన న్యాయవాదులు

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దాసరి వేణును ఆయన చాంబర్‌లో న్యాయ వాదులు కలిశారు. శుక్రవారం నూతన కలెక్టర్‌లో తన చాంబర్‌లో ఆసిఫాబాద్ సీనియర్ న్యాయవాది ఎండి రజీహైదర్, న్యావాది కిషోర్‌తో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు క్లర్క్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్రం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను పరిశీలించిన ఎంపీపీ మోతిరామ్

**కెరమెరి, ప్రభాతవార్త :**

కెరమెరి మండల పరిధిలోని ఖైరి గ్రామ పంచాయతీలో ఇంద్రానగర్ గోండ్ నిషాని సాంగ్వీ గ్రామ పంచాయతీలోని రాంపూర్ వద్ద అధిక వర్షాల వల్ల కల్వర్టు రోడ్డు కొట్టుకు పోయాయి. ఎంపీపీ మోతిరామ్ రోడ్లను పరి శీలించారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. వీరితో వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాలంతో పాటు ఎంపీటిసి సకారం, సర్పంచ్ జగన్నాథ్, బీఆర్ఎస్ నాయకులు సకారం, ఇసాక్ ఉన్నారు.



## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## వాగులో ఇద్దరు గల్లంతు



**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** కాళ్లు కడుక్కోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తుగా వాగులో జారిపడి గల్లంతైన సంఘటన శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి మొరంవాగులో తుంపెల్లి గ్రామానికి చెంది కౌశిక్ (9) కాళ్లు కడుక్కొవడానికి అని వాగు దగ్గరకి వెళ్లాడు. ప్రమాదశాత్తు కాళ్లు జారడంతో వరదల్లో కొట్టుకొని పోయాడు. దీనిని గమనించిన మోహన్ (35) అనే వ్యఇక్త అతని కాపాడేందుకు వాగులోకి దిగగా అతను సైతం గల్లంతయ్యాడని స్థానికులు తెలిపారు. సాయంత్రం వరకు వెతికిన ఆచూకి మాత్రం తెలియలేదు. వారి గాలింపు కోసం అధికారులు ముమ్మరం చేశారు.

## రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ



**పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :** పెంచికల్‌పేట్ మండలంలోని చేడ్వాయి క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో కొత్తగా పట్టా పాసు బుక్ మరియు కొత్తగా పోడు పట్టాలు వచ్చిన రైతుల నుండి భీమా కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగిందని ఏఈఓ గౌసియా బేగం అన్నారు. ఇప్పటి వరకు రైతు బీమా దరఖాస్తు చేసుకోని రైతులు రైతుభీమా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పట్టాదారు రైతు మరణిస్తే రైతు భీమా ద్వారా నామినికి ఐదు లక్షల రూపాయలు రావడం జరుగుతుందని పట్టా దారు ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డులలో మార్పులు మరియు నామిని మార్చుకునే అవకాశం ఉందన్నారు. నామిని మరణించి ఉంటే మార్చుకునే అవకాశం ఉందని అన్నారు. రైతుల ఈ అవకాశానిన సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు భీమా కోసం రైతు భీమా దరఖాస్తు ఫారం, పట్టాదారు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కారనఉడ జిరాక్స్ తీసుకుని స్వయంగా పట్టాదారు రైతు వచ్చి దరఖాస్తు ఫారం ఇవ్వాలని అన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :** భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ రాజ్ కమీషనర్ జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం రోజున వెంకట్‌రావు పేట్ అంతరాష్ట్ర బ్రిడ్జి వదర ప్రవాహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు పొంగి పొర్లడంతో ఎక్కువగా నీరు ఉంటే వంతెనలపై నుండి ప్రజలు దాటకూడదని అన్నారు. భారీ వర్షాల వల్ల నష్టాలు జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ మహేందర్, ఆర్ఐ జుగాజిరావు, ముబిన్, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది చంద్రశేఖర్, దౌలత్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రేగులగూడలో ఉచిత వైద్య శిబిరం

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ మండలంలోని రేగులగూడ గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం స్పర్శ ఫౌండేషన్ , సిర్పూర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ భానుప్రకాష్, పేపర్ మిల్లు వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయా గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి వారు కోరారు. ఈ కార్యకమ్రంలో మిల్లు ప్రతినిధి తుమ్మ రమేష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆత్రం రమేష్, కార్యదర్శి గజ్జి రమేష్, భీంరావు, మిల్లు ఆసుపత్రి సిబ్బంది, జయసింహా, తన్నీరు. విజయ్, శ్రీనివాస్, ఏఎన్ఎం లక్ష్మి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

– భారాస నియోజకవర్గ నాయకులు
పూర్ణచందర్ నాయక్

కడెం, ప్రభాతవార్త :
రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకారణంగా కడెం ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో ఒకానొక సమయంలో తెగిపోయే ప్రమాదం పొంచి ఉన్న సమయంలో ప్రాణాలను పనంగా పెట్టి సహాయ చర్యల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి బీఆర్ఎస్ నాయకులు, ఖానాపూర్ నియోజకవర్గ లోకల్ నేత బాదావత్ పూర్ణచందర్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. యువనాయకులు శుక్రవారం రోజున కడెం డ్యామ్ని సందర్శించి స్థానిక అధికారులను ప్రాజెక్టు పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో కడెం డ్యామ్ విషయమై బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని మరమ్మత్తులు చేయిస్తుందని శుక్రవారం రోజున ప్రభుత్వం నిపుణుల బృంధాన్ని కడెం డ్యాంకు పంపించిందని తెలిపారు. పక్కరాష్ట్రంలో



భారీ వర్షాలు పడుతుంటే ప్రతిపక్షాలు మాత్రం బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు రాజకీయాలు పక్కనపెట్టి సమస్య పరిష్కారం కోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుల వెంట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, ఖానాపూర్ నియోజకవర్గ పూర్ణ నాయక్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలి



నేరడిగొండ, ప్రభాతవార్త:
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల నేరడిగొండ మండల కేంద్రంలో దాదాపు 40 కుటుంబాలు నష్టపోవడం జరిగింది. భారీ వర్షాల వల్ల ఇండ్లలో నీళ్ల వచ్చి నిత్యావసర సరుకులు, సామాన్లు ఆ వర్షాల్లో కొట్టుకుపోవడం పోయాయి. ఈ కుటుంబాలను తక్షణమే ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి ఎండి సద్దాం కోరారు. సానుకూలంగా స్పందించిన నేరడిగొండ మండల తహసీల్దార్ పవన్‌చంద్రకు ప్రభుత్వానికి నివేదిక పంపించి ఆదుకునే విధంగా చూస్తామన్నారు.

## చెక్‌డ్యాంల నిర్మాణంలో అధికారపార్టీ నేతలు భారీ కుంభకోణానికి పాల్పడ్డారు

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి**



సారంగాపూర్, ప్రభాతవార్త :
సారంగాపూర్ మండలంలోని తాండ్ర, కంకెట, వంజర్, మలక్‌చించోలి, రాంసింగ్ తాండ గ్రామాల్లోని ముంపుకు గురైన పంటలను మాజీ ఎమ్మెల్యే బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల నేడు రైతులు నష్టపోయారని మండిపడ్డారు. అధికార పార్టీ నేతలు, అధికారులతో కుమ్మక్కై, ఇష్టారీతిన చెక్‌డ్యాంలను నిర్మించడం వల్ల వర్షపునీరు రోడ్లపైకి వచ్చి రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంట పొలాలు సైతం పూర్తిగా మునిగిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చెక్‌డ్యాంలలో జరిగిన అవినీతిపై కమిటి వేయాలని డిమాండ్ చేశారు. పంటనష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలన్నారు. లేనియెడల ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి జిల్లాఇంచార్జి రావుల రాంనాథ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.మల్లికార్జున్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, బీజేపీ నాయకులు అంజుకుమార్‌రెడ్డి, బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ వెంకటేష్, నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, మండల అధ్యక్షులు కరిపె విలాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు జాదవ్ వినోద్, బీజేపీ నాయకఉలు రాంశంకర్‌రెడ్డి, చెన్న రాజేశ్వర్, సాహెబ్‌రావు, సామల వీరయ్య, ఎంపిటిసి రాథోడ్ నారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలినిండ్లు, పంటలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



ముధోల్, ప్రభాతవార్త :
తానూర్ మండలంలోని బోల్సా గ్రామానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలు సందర్శించారు. గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు బోల్సా గ్రామంలో కూలిన ఇండ్లను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరద నీటికి కూలిపోయిన వంతెన, రహదారులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. భారీగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి వ్యవసాయశాఖ అధికారులు దెబ్బతిన్న పంటను సమగ్రమైన సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. దెబ్బతిన్న పంటలు, నేలమట్టమైన గృహాల లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున సహాయం అందజేస్తామని హామీనిచ్చారు. వీరివెంట డిఎల్‌పివో శివకృష్ణ, తానూర్ మాజీ ఎంపిపి బాశెట్టి రాజన్న, మండల కన్వీనర్ పోతారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రకాంత్ యాదవ్, మాజీ జడ్పిటిసి ఉత్తం బాలేరావు, భీంరావు, జంగు పోతన్న, అక్బర్, మౌలాసాబ్, పోశెట్టి,సర్పంచ్ పోసాని బాయి, హన్మాండ్లు, మండల సర్పంఛ్, ఎంపిటిసిలు, తదితరులు ఉన్నారు.

## షీటీం సేవలపై అవగాహన కల్గి ఉండాలి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త : షీటీం సేవలపై మహిళలు అవగాహన కల్గి ఉండాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు, యువతులు ఎవరైనా హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు గురైతే షీటీమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని లేదా సీటీం నెం. 8712670565కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు సునిత, రమా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బారెగూడలో పీరీల మొక్కులు

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :
కాగజ్‌నగర్ మండలంలోని బారెగూడ గ్రామంలో హస్సన్ హుస్సేన్ ఆశిర్‌ఖనలో శుక్రవారం పెద్ద సరిగాత్తు సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పీరీలకు మొక్కులు చెల్లించుకున్నారు. పీరీలకు ప్రతీ కరమైన మలిదలు, మట్కిలు తీసి, పుట్టు వెంట్రుకలు తీస్తు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి మల్లేష్, దేవర వినోద్, రమేష్, సాజన్, నందయ్య, మెంగాజి, తిరుపతి, పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న పీర్ల ఉత్సవాలు



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:
మండలంలోని భీంజి తండా గ్రామంతో పాటు వాడగవ్, కేస్లాపూర్,ముత్నూర్, ఇంద్రవెల్లిగోండ్ గూడ తదితర గ్రామాల్లో పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్దలతో శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. శుక్రవారం వివిధ గ్రామాలలో డోల, పీరీలతో వచ్చి చేసిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. మొహరం ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి.ఈకార్యక్రమంలో హచుచ నాయక్, రాథోడ్ రాంచందర్ సర్పంచ్, జాదవ్ ప్రకాష్, జాదవ్ ధనరాజ్, మాజీ ఎంపీటీసీ సృతికర్, సీతారాం, సంతోష్ బాదు పటేల్, అర్క సెడ్మారవ్, పెందూర్ బండు దేవ్‌రావు, లింబారవ్ పాల్గొన్నారు.

## ఈవీఎంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:
ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం ఈవీఎంలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఉట్నూర్ ఆర్‌డీఓ కదం సురేష్ అన్నారు. మండలంలోని కేస్లాగూడ(జీ) గ్రామంలో శుక్రవారం ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు వస్తున్నందున ప్రతి ఒక్కరూ ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 18ఏండ్లు పైబడిన వారు ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ తిరుపతి, మండల ఆర్ఐ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన బలరాం జాదవ్



ఆదిలాబాద్, ప్రభాతవార్త:
తలమడుగు మండలంలోని పల్సి(బి) తాండ గ్రామానికి చెందిన కిషన్ జాదవ్ తల్లి ఆరోగ్యం క్షీణించడంతో హాస్పిటల్‌లో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారన్నా ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి కలిసి పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అదే మండలంలో దేగామ గ్రామానికి చెందిన నంద గోపాల్ మరణించారు. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పల్సి(బి) గ్రామానికి చెందిన కనక శంకర్ ఆరోగ్యం బాగోలేదు. వారి ఇంటికి వెళ్లి కలిసి పరామర్శించారు. బలరాంతో పాటు స్వామి, దేవన్న, కైలాస్, రవి, ఉత్తమ్, మాదవ్, వెంకటేష్, అరవింద్, ఆకాష్, దేగామ సర్పంచ్ గోపాల్ పాల్గొన్నారు.

# వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**

వరద బాదితుల పునరావాస కేంద్రాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన ఎమ్మెల్యే పెద్ది రెస్క్యూ బృందాన్ని ఏర్పాటు చేసిన అక్కడ నివసిస్తున్న ప్రజలను సురక్షితంగా నర్సంపేట పట్టణం మాదన్నపేట రోడ్డులోని సిటిజన్స్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం జరిగింది. శుక్రవారం ఆ కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి, వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో బాదితుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దని వారికి ధైర్యం చెప్తూ భరోసానివ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే వరద బాధుతులకు భోజనాలు ఏర్పాటు చేసి వారికి స్వయంగా దగ్గరుండి వడ్డించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్పర్సన్, కమిషనర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్ఏ జీవితాలలో వెలుగులు నింపిన కేసిఆర్

**నెక్కొండ, జులై 28, ప్రభాతవార్త**

వీఆర్ఏల జీవితాలలో మర్చిపోలేని రోజు 24-07-2022 అని ముఖ్యమంత్రి కేసిఆర్ చేతుల మీదుగా వీఆర్ఏల రెగ్యూలరైజేషన్ జీవో ఎంఎస్ నెంబర్ 81 విడుదల చేయడం జరిగిందని వీఆర్ఏ రాష్ట్ర జేఏసీ సెక్రటరీ కర్ణకంటి రమేష్ అన్నారు. రాష్ట్రంలోని 20555 మంది వీఆర్ఏల తరుపున ముఖ్యమంత్రి కేసిఆర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో చిన్న ఉద్యోగులను కూడా చేరదీసి వారికి న్యాయం చేయడం, తరతరాల నుండి ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేస్తూ ఉద్యోగం చేస్తున్న వీఆర్ఏలకు గుర్తింపు ఇచ్చి తెలంగాణ ప్రబుత్వం వచ్చిన తర్వాత జీతం



పెంచారు. అదేవిధంగా ఎక్కడ ఏ రాష్ట్రంలో లేని విధంగా అడగక ముందే వీఆర్ఏలు అందరిని పే స్కేల్ ఎంప్లాయిస్‌గా గుర్తిస్తామని అసెంబ్లీలో హామి ఇచ్చారు. అనేక సంక్షేమ పథకాలు ప్రత్యేక్షంగా ప్రజలకు చేరేలా చూస్తున్న వీఆర్ఏలకు గుర్తింపు ఇవ్వడం చాలా సంతోషకరంగా భావిస్తున్నారు. తరతరాలుగా గ్రామాల్లో సహాయకులుగా పనిచేస్తున్న వీఆర్ఏలకు సరైన గౌరవం లేదు. ఒక ఉద్యోగి గాను సరైన గుర్తింపు లేదు. కానీ తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో ప్రస్తుతం వీఆర్ఏలు ఒక గౌరవ స్థాయి దక్కింది. తమ సమస్యల పరిష్కారం కోసం శాశ్వత ఉద్యోగం కల్పించాలని వీఆర్ఏలు గతంలో 80 రోజుల సమ్మెతో పాటు తెలంగాణ ఉద్యమమే స్ఫూర్తిగా వినూత్న నిరసనలు పోరాటాలు చేశారన్నారు. మంత్రి కేటిఆర్ జన్మదిన సందర్భంగా జీవో విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జీవో విడుదల చేసినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మంత్రివర్యులు కేటిఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అందరు వీఆర్ఏల తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాదిత కుటుంబానికి బిఆర్ఎస్‌నాయకులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలోని హర్యతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బాదావత్ పూలు వర్షానికి నేలమట్టమైందన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్య తనవంతుగా ఇచ్చిన రూపాయల రెండు వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దోని రామచంద్రు, భూక్య కిషన్‌నాయక్, బాదావత్‌రామ్లా వీరు, బాదావత్ కృష్ణ, కోరె రమేష్, లావుడ్య దేవ్‌సింగ్, బాదావత్ భద్రు, వస్త్రం వీరు, ఎల్లయ్య, రామ్‌సింగ్, లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురాన్ని సందర్శించిన స్వచ్ఛగ్రామీణ అధికారులు

**చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త**



భారత ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ అధికారులు లింగాపురం గ్రామాన్ని శుక్ర వారం సందర్శించారు. స్వచ్ఛ భారత్ సర్వేక్షణ కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ మలినేని శ్రీనివాసరావు, టీమ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, గ్రామీణాధికారులు సాయికుమార్, మధులు గ్రామాన్ని సందర్శించారు. ముందుగా పారిశుద్ధ్య నివారణ తడిచెత్త, పొడిచెత్త సేకరణ నీటి కాల్వల పరిశీలన వంటి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌కోసం చేపట్టి అమలు చేసిన ప్రగతి ఎలా ఉందో తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు పునరావాస కేంద్రాలు, పలు గృహాలను సందర్శించారు. ఈ కార్యక్రమంపై స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కేంద్రం చేపట్టిన ఈ పథకం ఎంతో ప్రతిష్టాత్మకమైందని వారు పేర్కొన్నారు. అందరి భాగస్వామ్యంతోనే కార్యక్రమాన్ని విజయవంతమవుతాయన్నారు. ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఈగల భారతి, గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, అంగన్‌వాడి ఆశా కార్యకర్తలు ఊర్మిళ, హేమలత, సంధ్య, అరుణ, శారద, తేజ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల హాస్టల్ సొంతభవనాలు ఏర్పాటు చేయాలి



**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని ఉన్న కళాశాల హాస్టల్ సొంతభవనాలు ఏర్పాటు చేయాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ కళాశాల హాస్టల్ నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు పట్టణంలోని బిసి కళాశాల హాస్టల్ సందర్శించగా అనంతరం విద్యార్థులతో ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ కళాశాల హాస్టల్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ కళాశాల హాస్టల్‌లో మెరుగైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ విద్యను కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు. గత 5 రోజుల నుండి ఎడతెరపిలేని భారీ వర్షం కురవడం వలన హాస్టల్ విద్యార్థులు అద్దె భవనంలో ఉంటూ ఎప్పుడూ ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీసే పరిస్థితి నెలకొంది. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి కూడా ఫలితం శూన్యమని అన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. కాబట్టి విద్యార్థులకు తాత్కాళికంఆ ఏర్పాట్లు చేసి వారిని ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లతో పాటు సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్‌కిషోర్, వినయ్‌ప్రశాంత్, రాజేందర్, ప్రవీణ్, వినయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**దుగ్గొండి, జులై 28, ప్రభాతవార్త**



గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కృషి చేయాలని స్వచ్ఛభారత్ మిషన్ సెంట్రల్ టీం మెంబర్ రవీందర్ అన్నారు. శుక్రవారం తిమ్మంపేట గ్రామంలో డంపింగ్‌యార్డు, పాఠశాల గ్రామంలో కొన్ని ఇండ్లలో మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి శశిధర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ.3.50,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాదితులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ పథకం ఒక వరంలా మారిందని ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎంరిలీఫ్‌ఫండ్ ఎల్‌వోసి ద్వారా వైద్యం చేయించుకోవచ్చని తెల్లరేషన్ కార్డు ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్‌ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అందులో భాగంగా శుక్రవారం నల్లబెల్లి మండలం మూడు చెక్కులపల్లి గ్రామానికి చెందిన సపావల్ వాలీకి 150,000 అదేవిధంగా బజ్జుతండా గ్రామానికి చెందిన తేజావత్ రాజన్న 200,000 విలువైన సీఎంఆర్ఎస్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందాపూర్ ఎంపిటిసి దేవ్‌నాయక్, బజ్జుతండా సర్పంచ్ తిరుపతి,వ ఆర్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన అధికారులు



**నెక్కొండ, జులై 28, ప్రభాతవార్త**

గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నెక్కొండ మండలంలోని రహదారులు నెక్కొండ-నర్సంపేట, నెక్కొండ-చంద్రుగొండ రహదారులు వట్టే వాగు ఉదృతంగా ప్రవహించడంతో దెబ్బతిన్న రోడ్డును నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపించాలని ఆదేశానుసారం ఆర్ అండ్ బి ఏఈతో కలిసి దెబ్బతిన్న రోడ్డులను పరిశీలించిన నెక్కొండ మండలం ఎంపీపీ జాటోతు రమేష్ నాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, అమిన్ పేట గ్రామ సర్పంచ్ గరికపాటి హనుమంతరావు, మండల నాయకులు కారింగుల సురేష్, నెక్కొండ పట్టణ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరభద్రం, దీక్షకుంట్ల ఎంపీటీసీ లింగాల అజయ్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొణిజెటి భిక్షపతి, నాయకులు మాతంగి రాజు, కళ్యాణ్, మండల ఎంపీడీవో, ఏపివో, అన్ని డిపార్మెంట్‌ల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# తరిమెల నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

**నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త**

అమరుడు తరిమెల నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు మోడెం మల్లేషం అన్నారు. శుక్రవారం 47వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ నర్సంపేట జోనల్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలో పార్టీ కార్యాలయంలో నాగిరెడ్డి విప్లవ జోహార్లు అర్పించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు విప్లవాకారుల నాయకుడు, పీడిత, ప్రజల ప్రియతముడు, భారత యుద్ధపంథా రూపొందించటంలో ప్రముఖ పాత్ర వహించిన అమరుడు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్లపైడి, జిల్లా ఈరెల్లి రామచంద్రు, బూమ అశోక్, శివరాత్రి కుమార్, భూవనగిరి రామ్మూర్తి, సారయ్య, ప్రజా సంఘాల నాయకులు కడారి సురేష్, దండు శ్రీనివాస్, జనగాం దేవస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన రైతులు రైతు భీమా, పీఎం కిసాన్‌కు ఆన్‌లైన్ చేసుకోవాలి

**... మండల వ్యవసాయాధికారి రామకృష్ణ**

**... బారెగూడలో రైతులకు సూచనలు, సలహాలు**

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలో అర్హులైన రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన రైతు భీమా, పీఎం కేసిఆర్ దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని బారెగూడ గ్రామంలో పర్యటించి రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా రైతులు వాగు పరివాహక ప్రాంతాలలో ఉన్న పంటల చేనులకు వెళ్లవద్దని కోరారు. వర్షాలు తగ్గిత తర్వాత పంట చేనులలో చేయవలసిన, వేయవలసిన ఎరువుల గురించి రైతులకు వివరించి చెప్పారు. రైతు భీమా దరఖాస్తు చేసుకు నేందుకు ఆగస్టు 5వ తేది వరకు గడువు ఉన్నందున అర్హులైన రైతు లందరూ ఆయా క్లస్టర్ల పరిధిలో ఉన్న ఏఈఓల వద్ద దరఖాస్తు చేసుకో వాల న్నారు. అదే విధంగా పీఎం కిసాన్ కోసం రైతులు



ఈ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. కాగజ్‌నగర్ మండలంలో 168 మంది రైతు కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున వారి నామిని ఖాతాలో నేరుగా జమ చేయడం జరి గిందని అన్నారు. అనంతరం రైతు లకు ఆయా పథకాలపై అవ గాహన కల్పించారు. అదే విధంగా పంట సాగు వివరాలను ఏఈ ఓలకు తెలిపి ఆన్‌లైన్ చేసు కోవాలని అన్నారు. రైతు భీమా కోసం అర్హులైన రైతులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, పట్టాపాస్ పుస్తకం, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో క్లస్టర్ల పరిధిలోని ఏఈఓలకు అంద జేయాలని అన్నారు. ఏఓ వెంట రైతులు ఉన్నారు.

# మండలంలో భారీ వర్షం

**ఉప్పొంగిన వాగులు, వంకలు**

**పాత స్కూల్ భవనంలో ఎంపీడీఓకార్యాలయం**

**శిథిలావస్థలో వర్షాలకు కుప్పకూలిన భవనం**

**తృటిలో తప్పిన ప్రమాదం**

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త :**

మండలంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గూడెం ప్రాణహిత నది, కేతిని-దిందా గ్రామాల మధ్యలో ఉన్న వాగు, గూడెం-శివపల్లి వాగు , బాబాసాగర్ నాయకపు గూడ వాగు, ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో అధిక వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , వరదనలు ఉన్న ప్రదేశాల్లోకి ఎవరు వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు. ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ సుధాకర్ రెడ్డి, ఎస్ః వెంకటేష్, ఏఎస్ఐ యాదవ్, వరద ఉధృతి ఉన్న ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు.




**భారి వర్షాలకు శిథిలావస్థలో నేలకొరిగిన ఎంపీడీఓ కార్యాలయం..**

మండల కేంద్రంలోని పాత ఉన్నత పాఠశాల భవనంలో కొనసాగుతున్న ఎంపీడీఓ కార్యాలయ శిథిలావస్థలో ఉండగా, అధిక వర్షాలతో పిల్లర్‌తో పాటు పై పెచ్చులు గురువారం ఊడి పడ్డాయి. దీంతో ఎంపడీఓ కార్యాలయంలో ఉన్న సిబ్బంది ముందుగానే జాగ్రత్త పడటంతో శుక్రవారం ఘటన జరిగినప్పుడు ఎవరు లేక పోవడంతో ప్రమాదం తృటిలో తప్పిందని పలువురు పేర్కొంటు న్నారు. అయితే నూతన మండ లాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం పూర్తి స్థాయిలో కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడంతో కార్యా లయాల్లో పనిచేస్తున్న సిబ్బంది అనేక అవస్థలు పడుతున్నారు. ఎంపీడీఓ తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉందని ఆయా జీపీల ప్రజలు కోరుతున్నారు. కాగా అధిక వర్షాల కారణంగా ప్రజలు సైతం అనేక అవస్థలు పడుతున్నారు. కాగా గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లు పూర్తిగా బురదయమం కావడం, రైతులకు వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నారు.

# రుయ్యాడి పీరీలను దర్శించిన ఎమ్మెల్యే

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



మొహరం పండగకు పెట్టింది పేఉ గ్రామం రుయ్యాడి అని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి, బరంపూర్ గ్రామాలలోనిన పీరీలను శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఏకతాటిపై చేసుకునే ఏకైక పండుగ మొహరం పండుగ అని అన్నారు. ఇప్పటి నుంచే కాదు నేను ఉపాధ్యాయుడిగా ఉన్నప్పటికీ నుంచి రుయ్యాడి గ్రామంలో హుస్సేన్ హుస్సేన్‌లను ప్రతి సంవత్సరం దర్శించుకుంటానని ఇంత ఆనందంగా మీకు సేవలందిస్తున్నానంటే ఆ పీరీల ఆశీర్వాదాల వల్లే అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిది మొట్టే కిరణ్‌కుమార్, కన్వీనర్ వెంకటేష్, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా, గంగాధర్, రాంకిసాన్, లక్ష్మణ్ పాల్గొన్నారు

# కొనసాగుతున్న మొహరం పండుగ

**-భక్తులకు దర్శనమిచ్చిన హుస్సేన్ హుస్సేన్**

**-రుయ్యాడికి వేలాదిగా తరలిస్తున్న ప్రజలు**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



తలమడుగు మండల కేంద్రంలో మొహరం పండుగ అంగరంగ వైభవంగా కొన సాగుతుంది. శుక్రవారం హుస్సేన్ హుస్సేన్‌లు భక్తులకు తెల్లవారు జామున దర్శనమిచ్చాయి. అధిక సంఖ్యలో భక్తులు హాజరై కందోరాలు నిర్వహించి మొక్కలను తీర్చుకున్నారు. సాయంత్రం వచ్చిన భక్తులందరికీ అక్కడున్న పీరీలు లేసి ఆడుతూ పాడుతూ భక్తులందరిని అలరించాయి. శనివారం రోజు చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. వచ్చిన భక్తులకు స్థానిక గ్రామస్తులు వేషాలు వేసి భక్తుల మొహాల్లో నవ్వులను తీసుకొచ్చి భక్తులను అలరిస్తారు.

# రైతుల అండగా ఉంటాం

**- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతిభారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక పొలాల్లో ఇండ్లలో వర్షపు నీరు చేరి అతలా కుతలం అయ్యాయి. తలమడుగు మండలానికి సకినాపూర్ గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను శుక్రవారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సందర్శించారు. రైతులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌బీఎస్ జీవన్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## తలమడుగు చెరువు కట్ట కూలిపేత

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

రెండు, మూడు రోజులుగా కురిసిన భారీ వర్షం కారణంగా మండలంలోని చాలా గ్రామాల వాగులు, వంతెనలు ఉప్పొంగడంతో ఈ వరద వలన చాలా పంట నష్టం కూడా జరిగింది. తలమడుగు మండల కేంద్రానికి చెందిన చెరువు కట్ట తెగిపోయి పంట పొలాలకు నష్టం కలిగేది. అది పూర్తిగా కట్ట తెగిపోక రైతులు ఆ కట్ట ఎప్పుడు తెగుతుందని బిక్కుబిక్కుంటున్నారు. దీనిని చూసిన జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ రమకాంత్, సొసైటీ వైస్ చైర్మన్ నల్ల పద్మాకర్‌రెడ్డి దగ్గరుండి చెరువు కట్టను శుక్రవారం కూడిపేసి రైతులకు ననష్టం చేకూరకుండా చేశారు.

# అత్యధికంగా మేమే నష్టపోయాం

**- 1200 ఎకరాల్లో పంటనష్టపోయాం**

**- కలెక్టర్, ఎమ్మెల్యే, తహసిల్దార్ తీరును నిరసిస్తూ ఇలేగాం రైతుల ధర్నా**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



సిరాల ప్రాజెక్టు తెగిపోయి 1200 ఎకరాల్లో పంటలు సర్వ నాశన మయ్యాయని, కలెక్టర్ ఎమ్మెల్యే ఎందుకు రాలేదని ఇలేగాం రైతులు కన్నెర్ర చేశారు. శుక్రవారం నిజామా బాద్, భైంసా రహదారిపై దేగాం వద్ద రైతులు ధర్నా చేశారు. సుమారు గంటకుపైగా రాస్తారోకో చేయడంతో ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. కలెక్టర్, ఎమ్మెల్యేలువచ్చే దాకా ధర్నా విరమించేది లేదని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పురాతన సిరాల ప్రాజెక్టు తెగిపోయి ఆయకట్టుకింద ఉన్న 1200 ఎకరాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా సిరాల ప్రాజెక్టు తెగిపోయి తీరని నష్టం జరిగిందన్నారు. ప్రాజెక్టు తెగిపోతుందని అధికారులకు తెలిసినా కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. అయితే ఒక్కో రైతు రూ.2 లక్షలకు పైగా నష్టపోయారని, పంటల్లో ఇసుక మేటలు తొలగించాలంటే అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. సిరాల ప్రాజెక్టు తెగిన ప్రాంతాన్ని కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలు పరిశీలించి వెళ్లారని, కనీసం ఇలేగాం రైతుల పంటలు చూసే సమయం లేదా అని ప్రశ్నించారు. ప్రతీ రైతుకు సంబంధించిన పంటను సర్వేచేసి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరెంటు లేక తాగేందుకు నీరు లేదన్నారు. తిండి తిప్పలు లేక నిరీక్షించి ఆవేదనతో నిరసనకు దిగాల్సి వచ్చిందన్నారు. స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తే కనీసం తమను పట్టించుకోలేదని ధర్నా చేయండి అని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని అన్నారు. తమను ఆదుకోని యెడల ఆత్మహత్యలే శరణ్యమని తేల్చిచెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. అనంతరం రూరల్ సీఐలు సంఘటన స్థలానికి చేరుకుని రైతులను సముదాయించి ఆందోళన విరమింపచేశారు.

# బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేత

*నేరడిగొండ, ప్రభాతవార్త:*

భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు శుక్రవారం



బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ నిత్యావసర సరుకులు అందజేశారు. మండలంలోని గుత్పాల, బంధం గ్రామాలలోని బాధితులు సైతం వారి కష్టాలను సాకటి దశరథ్‌కు వివరించారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే గుత్పాల గ్రామానికి చెందిన గస్కంటి రవిను పరామర్శించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు హిరాసింగ్, ప్రధాన కార్యదర్శి సాబ్లే సంతోష్ సింగ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, గుత్పాల పోలింగ్ బూత్ అధ్యక్షులు దేవరావ్, బందం పోలింగ్ బూత్ అధ్యక్షుడు విష్ణు, బోథ్ మండల అధ్యక్షులు సుభాష్, సూర్య టౌన్ అధ్యక్షుడు రాజశేఖర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మానల శేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బాక్రే లక్ష్మణ్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.